విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

నేడు భూ హక్కు చట్టంపై రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన భూ హక్కు చట్టంపై చల్లపల్లి చండ్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఈనెల 31వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, సీపీఐ రాష్ట్ర నాయకులు వెలగపూడి ఆజాద్, ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు అతిధులుగా పాల్గొంటారని చెప్పారు. రైతులు ఈ సమావేశంలో పాల్గొని భూ హక్కు చట్టం ద్వారా జరిగే నష్టాలను తెలుసుకోవాల్సిందిగా కోరారు. 31వ తేదీ ఉదయం 10 గంటల నుంచీ సమావేశం జరుగుతుందనీ..సమావేశం జరిపి భూహక్కు చట్టం కారణంగా రైతులకు జరిగే నష్టాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

జగన్‌ను తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎన్నికలు ఎప్పుడు వస్తాయో ముఖ్యమంత్రి జగన్ ను తరిమి తరిమి కొడదామని ప్రజలు ఎదురుచూస్తున్నారని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. చల్లపల్లి మండల జయహో బీసీ సదస్సు సోమవారం రాత్రి స్థానిక ఏటీఎం సెంటరులో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం కోల్పోయిన జగన్ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ఎత్తుగడలు వేస్తుంటాడనీ, మాయమాటలు చెప్పి అధికారంలోకి రావాలని చూస్తారనీ, బీసీలు.. ప్రజలు ఎవరూ మోసపోవద్దని సూచించారు. బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వచ్చింది ఎన్టీఆర్ టీడీపీని స్థాపించాకే అని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ నాయకత్వాలను అణిచివేసేందుకు జగన్ ప్రయత్నించాడన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ పెట్టిన తర్వాతే 24 శాతం రిజర్వేషన్తో బీసీలకు రాజ్యాధికారంలో వాటా లభించిందనీ, చంద్రబాబు మరో 10 శాతం పెంచి 34 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల్లో బీసీలకు మరింతగా ప్రాతినిధ్యం కల్పిస్తే, జగన్ వచ్చిన తర్వాత 10శాతం తగ్గించి 24 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించారనీ ఇంతకంటే ఘోరం ఇంకోటి ఉండదని వాపోయారు. బీసీలు, ఎస్సీలపై వైసీపీ ప్రభుత్వంలో జరిగినన్ని అత్యాచారాలు, హత్యలు మరే ప్రభుత్వంలోనూ జరగలేదన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో టీడీపీ రాష్ట్ర నేతలు కొనకళ్ల బుల్లయ్య, బచ్చుల సుబ్రహ్మణ్యం, బొడ్డు వేణుగోపాలరావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, నేతలు పైడిపాముల కృష్ణకుమారి, మోర్ల ప్రసాద్, లుక్కా పిచ్చియ్య, ఎ.పాండురంగారావు, ఉస్మాన్ షరీఫ్, మోర్ల జయలక్ష్మి, గొరిపర్తి వెంకటేశ్వరరావు, బొల్లా ఫణి, వెంకటేశ్వరరావు, బోలెం నాగమణి, పిట్టు వెంకటేశ్వరమ్మ, రాజులపాటి అంకమ్మ తదితరులు ప్రసంగించారు. ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ తదితర నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'నవరత్నాలు'తో ప్రజల కళ్లలో ఆనందంతో కూడిన వెలుగు

విశాలాంధ్ర-కూచిపూడి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించి అమలుపరుస్తున్న నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలుపూర్తిస్థాయిలో లబ్ధి పొందటంతో వారి కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మొవ్వ నిడుమోలలో మంగళవారం రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయభవనం, 23.94 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్‌బి కేంద్రం, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 20 లక్షల రూపాయలతో మల్లేశ్వరం, వీరాయలంక, నిడుమోలు ప్రధాన గ్రామంలలో నిర్మించిన అంతర్గత రహదారులను మండల, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద వ్యక్తి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొంటూ పేదలను సంపన్నులుగా తీర్చిదిద్దే దిశలో ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హయంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. సర్పంచ్ కొమరగిరి అంజలి అధ్యక్షతన సాగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, వైస్ ఎంపీపీ డొక్కు వెంకటేశ్వరరావు, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, ఎండిఓ జి సుధా ప్రవీణ్, తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పంచాయతీరాజ్ డి.ఈ. శ్రీనివాస్, ఏ ఈ బి రామారావు, ఎలక్ట్రికల్ ఏఈ రమేష్, ఏ.వో. కె శివప్రసాద్, ఆర్.డబ్ల్యూ.ఎస్ .ఏ.ఈ. కె ఎస్ ఆర్ కే ప్రసాద్,పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం. ఎస్.ఎస్. మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీరు లేక రైతుల అగచాట్లు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఫిబ్రవరి నెల కూడా రాకముందే ఆరుతడి పంటలకు చుక్క నీరు లేక రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. దివిసీమలో రెండవ పంటగా అపరాలు సాగు చేస్తుండగా 30 నుండి 45 రోజుల మధ్యకాలంలో ఆరుతడి ఇవ్వాల్సి ఉండగా జలప్రాజెక్టులన్నీ అడుగంటడంతో దివిసీమ లోని పంట కాలువలు సాగు నీరు లేక వెలవెలబోతున్నాయి. జనవరి 15 తరువాత త్రాగు నీరు చెరువులు నింపుకునేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు కొద్ది మేర త్రాగు నీటిని విడుదల చేయడంతో ఆ కాస్త నీటిని రైతులు లిఫ్ట్ పద్దతిలో పెద్ద కాలువలోని నీటిని మురుగు కాలువల ద్వారా చమురు యంత్రాలతో తరలించుకుని అక్కడి నుండి పంట పోలాల్లోకి నీటిని యంత్రాల ద్వారానే మళ్లించుకునేందుకు రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిసలు పంట పోలాల్లోనే రైతులు గడుపుతున్నారు. ఇన్ని కష్టాలు పడిన కొంత మంది రైతుల పంట పోలాల్లో మచ్చుకైన పూత కనిపించకపోగా చనిపోయే దిశకి పంట పోలాలు చేరడంతో వాటిని దుక్కి దున్ని నూవ్వులు సాగుచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోని సాగు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు బహిరంగంగానే పేర్కొంటున్నారు.

గాంధీ జీవితం యువతకు ఆదర్శం

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : గాంధీజీ జీవితం యువతకు ఆదర్శప్రాయమని కృష్ణ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జ్ఞానమని అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం గాంధీ అహింసా మార్గం ను ఎంచుకోవడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంఅని, గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే మన జీవితంలో ఎన్నో సమస్యలకు మార్గాన్ని సూచిస్తుందని కొనియాడారు. నేటి యువత క్రమశిక్షణ, నిరాడంబరత, ముందుచూపు గాంధీ మార్గం అనుసరించడం ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మాచారి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ఆచార్యులు ఎస్ ఉషా, మారుతి, సహా ఆచార్యులు డా నవీన లవణ్యలత, డా పద్మజ, సహాయ ఆచార్యులు డా ఎం శ్రావణి, డా ఎల్ సుశీల, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని తుంగలో తొక్కుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : స్వతంత్రం సంపాదించిన గాంధీజీ చెప్పిన భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ భిన్నత్వంలో ఏకత్వం నమ్మారని, పరమత సహనం బోధించారని, సత్యమేవ జయతే సిద్ధాంతాన్ని ప్రబోధించారని, కానీ ఈ రోజున కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఆయన సిద్ధాంతాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మతిన్, కోకా ఫన్భూషణ్, లింగాల సుధాకర్, కోన నాగార్జున, సిహెచ్ అప్పారావు, ఆకురాతి జనార్ధన్, లీలా కృష్ణ, రాగి రమేష్, చిత్రాల రమేష్ బాబు, ఏరువ ప్రసాద్ రెడ్డి, కే గణేష్ బాబు, వి సురేష్ రెడ్డి, రజియా సుల్తానా, హైదర్, పేరిశెట్టి నాగరాజు, చంద్రశేఖర్, అక్తర్, గౌస్ మొహిద్దిన్, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను ఆహ్వానిద్దాం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ఆడపిల్లలను కాపాడటం జగతిని కాపాడడం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జి గీతాబాయి అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశం మందిరం నందు డాక్టర్ జి గీతాబాయి జిల్లా లోని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, గుర్తింపు పొందిన లేబరేటరీ కేంద్రాల నిర్వాహకులకు, స్కానింగ్ కేంద్రాల యాజమాన్యానికి, స్త్రీల నిపుణుల వైద్య శాలల లోని వైద్యాధికారులకు లింగ వివక్షత నిర్మూలన మరియు మహిళల హక్కులు నిబంధనల రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశమునకు జిల్లా సివిల్ న్యాయాధికారి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన కార్యనిర్వహణాధికారి కె.వి. రామకృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి న అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యము నల్సా విధివిధానాలను మరియు ఆదేశాలను అమలు చేయుట , సమాజంలోనీ బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించుట, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక అదాలత్ నిర్వహణ మొదలగు అంశాల గురించి వివరించారు దీనికి సంబంధించి ప్రతి జిల్లాలో "జిల్లా న్యాయ సేవాధికార" కార్యక్రమాలను అమలు చేయటానికి జిల్లా న్యాయ సేవల అథారిటీ జిల్లా కోర్టు సముదాయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందనియు, ఈసంస్థ నేషనల్ లెగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 9 తేదీ 1995న లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం ఏర్పాటు చేసినారనియు ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు, ఫీజులు లేకుండా న్యాయ సలహాలు, సత్వర న్యాయం అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల, నర్సింగ్ కేంద్రాల, లేబరేటరీల యాజమాన్యాలు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని మరియు మానసిక ఆరోగ్య రక్షణ చట్టమ్ మొదలైన చట్టాల పరిధికి లోబడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ సీతాకుమారి, డాక్టర్ విజయభారతి, డాక్టర్ హిమబి ందు డాక్టర్ నాగ భవాని, కుటుంబ డాక్టర్ విధాన వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు ,మండల పర్యవేక్షణ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ,బి శివసాంబిరెడ్డి ,బి రాజేంద్ర కుమార్, శ్రీ ముసలయ్య న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కార్పోరేట్ సోషల్ రెసిడెన్సిబులిటీ (సిఎస్ఆర్) స్కాలర్ షిప్‌లు లభించాయి. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న పేద మెరిట్ విద్యార్థులకు మలబార్ గోల్డ్ షోరూమ్ తమ సామాజిక బాధ్యతగా ప్రతి సంవత్సరం స్కాలర్ షిప్ ఇస్తున్న విషయం అందరికి తెలిసినదే. కళాశాల ప్రిన్సిపాల్ జి దుర్గా రమేష్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందచేస్తూ వారికి అండగా నిలిచిన మలబార్ గోల్డ్ షోరూమ్ చైర్మన్ ఎం.డి పటాన్ అహ్మద్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

స్కిల్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఒకేషనల్ విద్యార్థులకు ఇండస్ట్రిషల్ విసి నిర్వహించారు. మంగళవారం 9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, ఐటీ విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ డిగ్రి కాలేజీని సందర్శించారు. అక్కడ అధ్యాపకులు ఎస్ రామారావు, ప్రస్తుత కాలంలో నడుస్తున్న టెక్నాలజికల్ విద్యను వివరించారు. కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించి విద్యార్థులకు కొంత మేర స్కిల్స్ నేర్పించి స్వయంగా వారికి పని విధానాన్ని తెలిపారు. హెచ్ఎం ప్రవీణ, ఒకేషన్ ఉపాధ్యాయులు ఎం శిరీష, ఎం. సౌజన్య లు నేర్పించి అవగాహన కలిగించారు.

గ్రామ స్వరాజ్య సాధన నిర్వీర్యం : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధన నేటి ముఖ్యమంత్రి చేతిలో నిర్వీర్యం అవుతుందని మాజీ మంత్రి టీడీపీ పోలీసు సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న నిరసనకు మద్దతుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధన లక్ష్యంగా 73, 74 రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243 %త్ర% 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలలోని నిధులు, విధులు, అధికారాలను స్థానిక ప్రజాసంస్థల ప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ లకు బదలాయించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై వి బి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్లను బలోపేతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని సర్పంచులు ఎంపీటీసీలు చేస్తున్న నిరసన దీక్ష వారికోసం కాదని, వారిని నమ్మి ఓటేసిన మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజలవని, ఈ దీక్షను చూశాకైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ అధ్యక్షుడు గల్లా తిమోతి, కార్యదర్శి కాగిత గోపాలరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోలి వసంత కుమార్,నగర అధ్యక్షులు ఇలియాస్ పాషా, కృష్ణా జిల్లాలోని సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వాసవి ఆధ్వర్యంలో 'స్వచ్ఛభారత్'

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి.. పెదపూడి సెంటర్లో వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదపూడి లోని శాంతి కాంప్లెక్స్.లోస్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా రహదారులను శుభ్రపరచడంలో సభ్యులు నిమగ్నమైనారు. వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో గ్రామాలలో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు అండదండలుగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలకు పాలకమండలి పాటుపడుతుందనిసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి ఏచూరి ఝాన్సీ వాణి, ఆలపాటి ప్రమీల రాణి, వనిత క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు వలివేటిలక్ష్మి, వాసవి క్లబ్ కోశాధికారి కారుమూరి లక్షాధికారి, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి అధికారుల సమావేశం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని బూత్ స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రెహమాన్ మస్తానా మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలంలో మరణించిన మరియు మార్పు చేర్పులకు సంబంధించిన ఓటర్ల అభ్యర్థనలు ఏవైనా ఉంటే వాటి సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. అలాగే పోలింగ్ బూత్ లలో చేయవలసిన ఏర్పాట్లు గురించి, ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతులు(వికలాంగులు), వృద్ధుల కొరకు వీల్ చైర్లు, వాటి ర్యాంపులు, విశ్రాంతి గదుల ఏర్పాటుకు ప్రణాళికల సిద్ధపరచాలని,అదేవిధంగా ఓటర్ల జాబితాల్లో ఏ పొరపాటు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలోని బిఎల్ఓ లకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో పిడిఎస్ డీటి రత్న కుమారి, ఆర్ఐ షకీలా బేగం, వీఆర్వోలు ప్రకాష్, భాస్కర్, మల్లికార్జున, వెంకన్న, గంగాధర్, రవి, ఖాన్ మరియు బిఎల్ఓ లు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి పతనానికి చెంపపెట్టు : కాగిత



విశాలాంధ్ర-పెడన : సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి పతనానికి చెంపపెట్టు అని పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పెడన మండలం నందమూరులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలిందని కాగిత అన్నారు. ఇప్పటికే ఈ వైసీపీ ప్రభుత్వం లో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ లు జగన్ రెడ్డి సిద్ధాంతాలు నచ్చక వేరే పార్టీలకు వలస వెళ్లి పోతున్నారు. ఈ వైసిపి ప్రభుత్వాన్ని ఈ రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని 2024 జరిగే ఎలక్షన్లలో ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమి తరిమి పార ద్రోలుతారని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పిటిసి అర్జ వెంకట్ నగేష్, మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం. ప్రసాద్, పెడన 19వ వార్డు టిడిపి ఇన్చార్జ్ పరసా. జితేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి చర్యలు

మొవ్వ మండలంలోని 16 సచివాలయాల ద్వారా జనవరి నెల పెన్షన్ ఫిబ్రవరి1న 8881 మందికి రూ.2,57,54,500 పంపిణీకి చర్యలు చేపట్టనున్నట్లు ఎండిఓ జి సుధాప్రవీణ్ మంగళవారం తెలిపారు. అవురుపూడి సచివాలయంలో 409 మందికి, అయ్యంకిలో 520, భట్ల పెనుమర్రులో 556, చినముత్తేవిలో 371, కాజ-1 లో 686, కాజ-2 లో 582, కోసూరులో 938, కూచిపూడి లో 610, మంత్రి పాలెం లో 377, మొవ్వ-1 లో 489, మొవ్వ-2 లో 403, నిడుమోలులో 592, పెదముత్తేవిలో 620, పెదపూడి లో 722, పెదసనగల్లులో 526, వేములమడ సచివాలయంలో 480 మందికి పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ పేర్కొన్నారు. చల్లపల్లి లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం 3 వేల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బండ్రెడ్డి రామకృష్ణ ఉదయం 5 గంటలకు ఈ కార్యక్రమానికి హాజరై స్వచ్ఛ సుందర చల్లపల్లి సభ్యులను అభినందించారు. జనసేన పార్టీ సప్త సిద్ధాంతల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం లో భాగంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి సభ్యులతో కలిసి వీధులను శుభ్రం చేశారు.. ఈ సందర్భంగా బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మనస్పూర్తిగా కోరారు.. ఇటువంటి గొప్ప కార్యక్రమాలకి జనసేన మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో చల్లపల్లి ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ , కృష్ణా జిల్లా కార్యదర్శి చీమటి రవివర్మ , చల్లపల్లి మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణా , చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు అవనిగడ్డ నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ సూదాని నందగోపాల్ , చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శులు తోట మురళి కృష్ణ మరియు మిరియాల జితేంద్ర , మండల కార్యదర్శి గోళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-కూచిపూడి : 'ఆడుదాం ఆంధ్రా'క్రీడల పోటీలలోపామర్రు నియోజకవర్గ స్థాయిలో విజేతలైన క్రీడాకారులు త్వరలోనిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో విజేతలను పామర్రు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం సాయంత్రం విజేతలకు పామర్రు కంచర్ల రామారావు జిల్లా పరిషత్ హై స్కూల్లో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా ద్వారాగ్రామీణ ప్రాంతాలలో గల క్రీడాకారులలోని పట్టుదలను నైపుణ్యాన్ని వెలికితీసి ఉత్తమ క్రీడాకారులుగా రాణించడానికి రాష్ట్రానికి క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా చేసుకున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా నగదు బహుమతులను సైతం క్రీడాకారుల వ్యక్తిగత ఖాతాలోకి జమ చేశారు. నియోజకవర్గ స్థాయిలో బాలురు మరియు బాలికల విభాగాలలో క్రికెట్, బాలికల విభాగంలో వాలీబాల్ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే పురుషుల విభాగంలో వాలీబాల్, కబడ్డీ అంశాలు రెండవ స్థానంలో నిలవగా, మూడవ స్థానంలో బాలురు మరియు బాలికల విభాగంలోఖోఖో జట్లు నిలిచాయి. వీరందరికీ పతకాలను, ప్రశంసా పత్రాలను, షీల్డ్ లను బహుకరించి అభినందించారు. అదే విధంగా మొదటి బహుమతిగా 35 వేల రూపాయలను, రెండవ బహుమతిగా 25 వేల రూపాయలను, మూడవ బహుమతిగా 15 వేల రూపాయలను నగదును క్రీడాకారులకు అందజేశారు. అధికారులు, మేనేజర్లు పాల్గొన్నారు.

టీడీపీ పల్లెబాట పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-పెదపారుపూడి : నియోజకవర్గ కేంద్రమైన పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లె బాట వాల్ పోస్టర్లను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, నియోజకవర్గ పరిశీలకుడు కోట వీరబాబు, పెదపారుపూడి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ, నాయకులు చందులూరి విజయ శంకర్, తదితరులు పోస్టర్లను విడుదల చేసిన వారిలో ఉన్నారు.

మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయవేత్త, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ప్రస్తుత వైసిపి నాయకుడు సుంకర సీతాపతి రావు మృతి చెందిన విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, విజయవాడ మాజీ ఎమ్మెల్యే అడుసుమల్లి జయప్రకాష్, మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి లు మృతదేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించినట్లు యలమర్రు పిఎసిఎస్ అధ్యక్షులు మూల్పూరి నరేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలు తెలుసుక్ను ఎమ్మెల్యే కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గం లోని సమస్యలను మంగళవారం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) తెలిపారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి స్వగృహంలో ఈ మేరకు పట్టణానికి చెందిన పలువురు పలు సమస్యలపై విన్నతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జాతిపిత ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలి: చిన్నా

విశాలాంధ్ర-పెడన : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్నా అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నా మాట్లాడుతూ భారత దేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ భారతీయుల గుండెల్లో చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి. సురేష్ కుమార్ , ఆర్గనైజషన్ కార్యదర్శి కొల్లూరి. రాజా, ప్రధాన కార్యదర్శి కేటీ మురళి కృష్ణ, కార్యదర్శి జవ్వాజి నాగు, కొల్లిపర నరసింహారావు, జల్లూరి.రాంబాబు, చిలకల బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు

'కూచిపూడిలో'స్పర్శ' అవగాహనా ప్రతిజ్ఞ.

విశాలాంధ్ర-కూచిపూడి : ఫిబ్రవరి 13వ తారీకు వరకు జరిగే స్పర్శ అవేర్నెస్ క్యాంపైన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూచిపూడి గ్రామ సచివాలయం వద్ద జిల్లా కలెక్టర్ సందేశాన్ని వివరించి ప్రతిజ్ఞ నిర్వహించారు. కూచిపూడి సచివాలయ సిహెచ్ఓ (కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్) కళ్ళేపల్లి దివ్య ఆధ్వర్యంలో ప్రతిజ్ఞను ఆజాదికా అమృత మహోత్సవం వేడుకలను దేశమంతా పండగ గా నిర్వహించుకుంటున్న ఈ తరుణంలో కృష్ణాజిల్లా ప్రజలముకృష్ణాజిల్లా పరిపాలనా విభాగానికి చెందిన మేము మా జిల్లాను కుష్టి వ్యాధి నుంచి విముక్తి చేయడానికి ఏ అవకాశాన్ని వదులుకోమనిప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ జశాంక, శ్యామల, విజయలక్ష్మి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ మరియు జిపిడిపి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రంలోని గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయములో జల జీవన్ మిషన్ పై(కమ్యూనిటీ కాంట్రాక్ట్)శిక్షణా తరగతులు మరియు జి.పి.డి.పి.పై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ ప్రారంభించారు.అలాగే ఈ కార్యక్రమంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ప్రాముఖ్యతను సిబ్బందికి వివరిస్తూ ఈ పథకం నిర్వాహణలో సిబ్బంది మొత్తం యస్.హెచ్.జీ. గ్రూపులతో కలసి గ్రామాలలో పనులు చేయవలసి యున్నదని సూచించారు.ఈ కార్యక్రమమునకు గ్రామ సర్పంచ్ లు,మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, రావశాస్త్రులు, నాగేశ్వరరావు పాల్గొనారు.

గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-గన్నవరం : స్వతంత్ర సమరయోధుడు బ్రిటీష్ వారి చెర నుండి కాపాడిన ధీరుడు పూజ్య బాపూజీ 77వ వర్ధంతి ని, గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనం గా నివాళులు అర్పించడం జరివింది . దా. చిప్పడ చంద్ర శేఖర రావు. ప్రెసిడెంట్ , దేవరపల్లి విక్టర్ బాబు కార్యదర్శి . యూ వెంకటరావు కొసధికారి. హెచ్ యం రవింద్ర భవాని తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా వీఎంసీ కౌన్సిల్

ప్రజా సమస్యలు, మౌలిక వసతులపై నిలదీసిన విపక్షాలు
టిడ్కో ఇళ్లపై అట్టుడికిన కౌన్సిల్
ఏకపక్షంగా సాగిన కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చ జరిగి పరిష్కరించాల్సిన న నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఏకపక్షంగా సాగింది. అధికార పార్టీ సంఖ్యా బలంతో మరోసారి విపక్షాల నిలదీతలకు సమాదానం దాటవేత దోరణితో ఎదురు దాడికిదికి పాల్పడటంతో అనేక సమస్యలు చర్చకు నోచుకోకపోవటంపై విపక్షాలు గగ్గోలు పెట్టాయి. నగర మేయర్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్పొరేషన్ కార్యాయంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో జరిగింది. తొలత ప్రశ్నోత్తరాల అవర్‌పై చర్చ జరిగింది. సభ్యులడిగిన 11 ప్రశ్నలపై చర్చ జరగాల్సి ఉండగా కేవలం 5 ప్రశ్నలపైనే చర్చజరగటంపై విపక్షాలు ఆక్షేపించాయి. 103 అంశాలతో పాటు మరో 19 అదనపు అంశాలను కౌన్సిల్ ముందు చర్చకు పెట్టగా పలు అంశాలపై చర్చ జరకుండానే అధికార పక్షం ఏపక్షంగా ఆమోదించటం గమన్వర్హం. సభ్యులు అడిగిన ప్రశ్నలపై చర్చ జరుగుంటే అధికార పక్ష సభ్యులు సమస్యలను పక్కదారి పట్టించే విదంగా అధికార పార్టీ సభ్యులు పలువురు అవసరం లేకున్నా మధ్యలో కలుగజేసుకుని పాత సంఘనలు తెరమీదకు తీసుకు రావటంతో ప్రశ్నోత్తరాల సమయం ముగియటంపై విపక్షాలు మండిపడ్డాయి. నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య, దోమలు తీవ్రత, వీధి కుక్కలు దాడులు, ఇళ్లు, రోడ్లు, డ్రెయినేజీ, మున్సిపల్ కార్మికుల సమస్యలు, స్కూల్స్ అభివృద్ధి, సమస్యలు, ఫించన్లు తదితర సమస్యలపై టీడీపీ, సీపీఎం సభ్యులు చర్చకు పట్టుపట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు అవుతున్నా టిడ్కో ఇళ్లు కేటాయించకపోవటంపై విపక్షాలు కౌన్సిల్‌లో నిలదీశాయి. లబ్ధిదారులు రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు వాటిపై అతీగతీలేకపోవటంపై కౌన్సిల్‌లో వాడీవేడిగా చర్చ నడిచింది. ఇందుకు సరైన సమాదానం చెప్పలేని అధికార పక్షం తన అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు పలువురు అధికార పక్ష సభ్యులు ప్రతి పక్ష సభ్యులపై విమర్శలకు దిగటంపై విపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. ప్రజా సమస్యలు, ప్రజల మౌలిక వసతులు కల్పనపై చర్చకు సిద్దంగా లేని అధికార పక్షం పాలనలో విఫలమైందని, విపక్ష సభ్యులపై ఎదురు దాడికి దిగటం రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు వ్యాఖ్యానించారు. కౌన్సిల్ పేరుతో ప్రజా సమస్యలు పక్కన పెట్టి స్వలాబం, ప్రజా ప్రతినిదులకు ప్రయోజనం కలిగించే అంశాలను ఏజెండాలో పెట్టి ఏకపక్షంగా ఆమోదింపజేసుకోవటం ప్రజా స్వామ్యాన్ని కూనీచేయటమేనని దుయ్యబట్టాయి. విపక్ష సభ్యుల చర్చకు ఏమాత్రం అవకాశం, విలువ ఇవ్వకుండా ఏజెండాలోని అంశాలను చదువుకుంటూ పోయి ఆమోదింపు చేసుకోవటం, విపక్షాలు సూచించిన పలు అంశాలను చర్చించకుండా దాటవేయటాన్ని కౌన్సిల్‌లో విపక్షాలు నిలిదీసిన ఏమాత్రం పట్టించుకోవటం ఇంతకు ముందెన్నడూ లేదని, ఇదే దోరణి కొనసాగితే రానున్న రోజుల్లో ప్రజలు బుద్ది చెబుతారని విపక్షాల సభ్యులు హెచ్చరించారు. అనంతరం లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కేటాయింపు, నగరంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ టీడీపీ, సీపీఎం సభ్యులు కౌన్సిల్ హాలు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2024 సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రానున్న సార్వత్రిక ఎన్నికలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేలా ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు ఈనెల 24వ తేది నుండి నేటి వరకు ఎన్నికల ప్రక్రియలో భాగమైన పోలింగ్, ఎంసీసీ, ఐటీ అప్లికేషన్స్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై నాలుగు రోజుల పాటు నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లకు జిల్లా స్థాయి శిక్షకులతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ప్రతి అంశమూ కీలకమైనదని, అధికారులు ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తు కార్యాచరణపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో నాగేశ్వరరావు, ఆర్డీవో మాధవి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ దుర్గాప్రసాద్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ చక్రపాణి, వివిధ నియోజకవర్గాలకు ఇఆర్వోలు, ఏఇఆర్వోలు, ఎలక్షన్ డీటీలు పాల్గొన్నారు.

పూజ్య బాపుజీ చూపిన మార్గంలో పయనిద్దాం

అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన మహనీయుడు జాతి పిత మహాత్మాగాంధీ చూపిన మార్గంలో పయనించి ప్రజలకు సేవలందిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి అమరవీరుల దినోత్సవ సందర్భంగా స్తానిక కలెక్టర్ కార్యాలయంలో మంగవారం కలెక్టర్ జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

డ్రైయిన్లపై ఆక్రమణలు తొలగించాలి

– కొట్టు రమణారావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డ్రైయిన్ల పై అక్రమ నిర్మాణాలు తొలగించాలని నగర అర్బన్ హాకర్స్ యూనియన్ కార్యదర్శి కొట్టు రమణారావు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడ సామారంగం చౌక్‌లో డ్రైయిన్ల పై అక్రమంగా నిర్మాణం చేసిన వాటిని వెంటనే తొలగించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఅక్రమ నిర్మాణం తొలగించాలని మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదన్నారు. అక్కడి నుంచి చీరు వ్యాపారులు చేసుకుంటూ జీవన ఆధారం గడపుతున్న వారిని వెళ్లగొట్టి అక్రమ నిర్మాణం నిర్మించారని చెప్పారు. సుమారు 20 మంది పేద వారు చీరు వ్యాపారులు చేసుకుంటూ జీవనం సాగించే వారని, వారిని బడబాబులు అక్కడి నుంచి వెళ్లగొట్టారని అన్నారు. డ్రైయిన్ల పై అక్రమ నిర్మాణం చేపట్టి అడ్వాన్స్ రూపంలో లక్షల్లో తీసుకుని అద్దెకు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఇంత జరుగుతున్న మున్సిపాల్ అధికారులు కళ్లకు గంతలు కట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు నిద్రమతుల్లో ఉన్నారనే ప్రత్యక్ష పోరాటానికి దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైన అధికారులు వెంటనే స్పందించి డ్రైయిన్ పై అక్రమ నిర్మాణం తొలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, ఉపాధ్యక్షులు సిహెచ్. మారుతి, కే.కొండ, యాకూబ్, తదితర హాకర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ : వెలుగు వీఓఏ (యానిమేటర్స్) ఉపాధికి ఎసరు పెట్టే 3 సంవత్సరాల కాలపరిమితి ఉత్తర్వును వెంటనే రద్దుచేసి ఉద్యోగభద్రత కల్పించాలని పీడీఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో వీఓఏల 36 గంటల మహాధర్నానిటాయన ప్రారంభించి ప్రసంగించారు. పొదుపు సంఘాల ఏర్పాటు నిర్వహణ, ప్రభుత్వ పథకాలు అమలు లో కీలక పాత్ర పోషిస్తున్న వీఓఏల పట్ల ప్రభుత్వం సీత కన్నేసిందని విమర్శించారు. 25 ఏళ్లగా పనిచేస్తున్న 28 వేల మంది వీఓఏలకు 3 సంవత్సరాల కాల పరిమితి ఉత్తర్వులు ప్రభుత్వం విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం 3 సంవత్సరాలు కాలం పూర్తయిన వీఓఏలను తొలగించి కొత్త వారిని నియమించి 28 వేల మంది వీఓఏల కుటుంబాలను రోడ్డుప పడెయ్యటమేనని పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నరసింగరావు మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్పేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. వీఓఏల న్యాయమైన పోరాటానికి సీఐటీయూ అన్ని రకాల అండదండలను ఇచ్చి తోడ్పడుతుందన్నారు. కోటి మందికి పైగా మహిళలను కూడగట్టి కోట్లాది రూపాయలు పొదుపు చేయించి మహిళ సాధికారిత సాధించే దిశలో కీలకమైన పాత్ర పోషిస్తున్న వీఓఏలకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఏపీ వెలుగు వీఓఏల (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి అభివర్ణించారు. ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో ఆత్మగౌరవం కోసం దీక్ష చేపట్టిన నాయకులు దీక్ష అనంతరం ధర్నా చౌక్ వద్దకు ర్యాలీగా వచ్చి సంఘీభావం ప్రకటించారు. సంఘీభావం ప్రకటించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, అమ్‌ఆద్మీ పార్టీ నాయకులు ఫణిరాజ్‌లతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. వీఓఏల ధర్నా సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సి. హెచ్. రూపాదేవి అధ్యక్షత వహించారు. సంఘం రాష్ట్ర నాయకులు ఎ.తిరుపతయ్య, సోమన్న, లక్ష్మి, నిర్మలాదేవి, రెడ్డప్ప, రాణి, ఉమాదేవి, పరంజ్యోతి, అసిరినాయుడు, కృష్ణమ్మ, అజికుమారి, నాగరాజు, మహాలక్ష్మి, సుభాషిణి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

బాపుజీ చూపిన మార్గంలో పయనిద్దాం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన మహనీయుడు జాతి పిత మహాత్మాగాంధీ చూపిన మార్గంలో పయనించి ప్రజలకు సేవలందిద్దామని డీఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు.జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి అమరవీరుల దినోత్సవ సందర్భంగా మంగవారం డివిజనల్ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం ఎమ్.శ్రీకాంత్ (ఆపరేషన్స్),ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని వీరులపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరావు (జగన్నాధం) 29 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఓపెన్ వాలీ బాల్ టోర్నమెంట్ ని సీనియర్ నాయకులు చావా శివాజీ మంగళవారం ప్రారంభించారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన జట్లకు పోటీలు నిర్వహించి బుధవారం ఫైనల్స్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్, వట్టికొండ భాగీధరరావు,చావా ప్రసాద్, వాసిరెడ్డి రాధాకృష్ణ, పాటిబండ్ల కోదండరావు,మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు.

తాతకుంట్లలో రైతు శిక్షణాశిబిరం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని తాతకుంట్ల గ్రామంలో భూగర్భ జలగణనశాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు స్థానిక నల్లచెరువు ఆయకట్టు దారులకు సమగ్ర నీటి యాజమాన్య విధానాలు, డ్రిప్, సేంద్రియ సాగు, ఉద్యాన పంటల సాగులో లాభదాయక విధానాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో భూగర్భ జలవనరులశాఖ పర్యవేక్షకుడు హరీష్, ఏపీడీ ఎం.సుగుణరావు, సూపరింటెండెంట్ ప్రసాద్, పలువురు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గురువుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పేరుతో విద్యాలయాల్లో ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని ఒకవైపు ప్రకటనలిస్తుండగా, అందమైన బడి ఉన్నా, అందులో పాఠాలు చెప్పే గురువుల నియామకం లేదంటూ విద్యార్థులు ఆగ్రహంతో రోడ్డెక్కి ఆందోళన చేసిన సంఘటన విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి పంచాయతీ శివారు నూతిపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే...గ్రామంలో మండలపరిషత్తు ఆధ్వర్యంలో పాఠశాల నడుస్తోంది. ఈ బడిలో సుమారు 50మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ క్రమంలో బడిలో విద్యను బోధించేందుకు ఉపాధ్యాయుల నియామకం లేదని గ్రామస్తులు ఆరోపించారు. సుమారు ఏడాది కాలంగా పూర్తిస్థాయి ఉపాధ్యాయుని నియామకాన్ని అధికారులు చేపట్టలేదని, డిప్యుటేషన్ పేరుతో పలువురు ఉపాధ్యాయులు ఇక్కడికి రావటం కొద్దిరోజులు విధులు నిర్వర్తించి, మరో బడికి వెళ్లటం జరుగుతోందని వాపోయారు. శాశ్వత ఉపాధ్యాయ నియామకం లేకపోవటంతో విద్యార్థుల చదువుపై ఈ ప్రభావం పడుతోందన్నారు. గతంలో సుమారు 130మంది విద్యార్థులు ఇక్కడ ఉండగా, శాశ్వత ఉపాధ్యాయులు లేకపోవటంతో మరో గ్రామంలోని బడులకు, ప్రైవేటు విద్యాలయాలకు వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా, మంగళవారం నూతనంగా డిప్యుటేషన్ బాధ్యతలు చేపట్టిన ఇరువురు ఉపాధ్యాయులు ఇక్కడికి వచ్చారు. గ్రామస్తులు, విద్యార్థులు కలిసి తాము ఆందోళన చేయబోతున్నామని, వారిని బడి బయటే ఉండాలని కోరారు. వచ్చిన ఉపాధ్యాయులు తాము సాయంత్రం వరకు బడిలోనే ఉంటామంటూ పట్టుబట్టి, తరగతిలోకి వెళ్లగా, ఆందోళనకారులు తలుపులు వేసి, తాళాలు బిగించారు. అనంతరం రోడ్డెక్కి ఆందోళనకు ఉపక్రమించారు. సమాచారం అందుకున్న మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్ అక్కడికి చేరుకుని ఉపాధ్యాయులను విడిపించి, గ్రామస్తులతో చర్చలు జరిపారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై ఇక్కడ విధులు నిర్వర్తించేందుకు వచ్చిన ఇరువురు ఉపాధ్యాయులను శాశ్వతంగా అక్కడే బోధించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన ముగిసింది.

వదినను హత్య చేసి.. ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వదినను హత్య చేసి మరిది కూడా ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం పటమట డొంకరోడ్డు పద్మజనగర్‌కు చెందిన దుర్గ(36) స్వీపర్‌గా పనిచేస్తుంది. భర్త వీడిపోయి ఒంటరిగా ఉంటుంది. మరిది హరి కూడా తన భార్యను వీడిపోయి ఉంటున్నాడు. మూడు నెలల నుంచి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దుర్గ ఇంట్లో ఉన్న సమయంలో హరి కత్తి తీసుకుని గొంతు కోసం హతమార్చి, తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దుర్గ అక్కడిక్కడే మృతి చెందగా, హరిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్‌ను మోసం చేసిన ఆటోడ్రైవర్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మైనర్‌ను మాయమాటలు చెప్పి గర్భవతి చేసిన నిందితుడికి పదేళ్లు జైలు శిక్ష పడింది. నగరానికి చెందిన మైనర్ బాలికకు ఆటో డ్రైవర్ సురేంద్రకుమార్ (23) మాయమాటలు చెప్పి పలుమార్లు గర్భవతి చేశాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాయకాపురం పోలీసులు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. విచారణ అనంతరం నిందితుడి పై నేరం రుజువు కావడంతో పోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి డాక్టర్ ఎస్.రజతి నిందితుడికి పదేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

అంకమ్మ మహాలక్ష్మిమమ్మ దేవస్థానంలో చోరీ

విశాలాంధ్ర-ఎ కొండూరు : చీమలపాడులో శ్రీ అంకమ్మ మహాలక్ష్మి అమ్మ దేవస్థానంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగిందని దేవస్థానం చైర్మన్ ఎం జమలయ్య మంగళవారం ఏ కొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దొంగలు దేవస్థానంలో ప్రవేశించి హుండీలు పగలగొట్టి అందులో ఉన్న 20వేల రూపాయలు చోరీ చేసినట్లు జమలయ్య తెలిపారు చోరీ జరిగిన ప్రదేశాన్ని తిరువూరు ఇన్చార్జ్ ఎస్సై పద్మారావు పరిశీలించారు అలాగే విజయవాడకు చెందిన క్లూస్ టీం వేలిముద్రలు సేకరించిందని ఆలయ చైర్మన్ తెలిపారు

సచివాలయ సెక్రటరీ మృతి

విశాలాంధ్ర-వత్సవాయి : వత్సవాయి లో సచివాలయ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న మాడుగుల మనోహర్(28) లివర్ క్యాన్సర్ తో బాధపడుతూ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు మృతునికి ఆరు నెలల క్రితమే వివాహం జరిగినది మనోహర్ పార్థివ దేహాన్ని తోటి సచివాలయ సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

రూ.95 లక్షలతో సమావేశ మందిరం

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజవర్గం ఏ కొండూరు మండలంలోని చైతన్య నగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల ఆశ్రమ పాఠశాల నందు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) తన నిధుల రూ 95 లక్షలు తో నిర్మించిన నూతన భవన సముదాయాన్ని సర్పంచ్ భూక్యా ఝాన్సీ ఎంపీపీ కాలసానినాగలక్ష్మి చెన్నారావు జడ్పీటీసి భూక్య గన్య తిరువూరు నియోజవర్గ వైసిపి ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాసు గిరిజన సంఘ నాయకుడు బి గోపిరాజు లతో కలిసి నూతన భావన సముదాయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల ఆవరణలో సర్పంచ్ భూక్య ఝాన్సీ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తిరువూరు నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ రూ 95 లక్షలతో నిర్మించిన భవనం ఎంతో సుందరంగా ఉందని మెట్ట గిరిజన ప్రభావిత ప్రాంతమైన ఏ కొండూరులో ఇటువంటి భవనాన్ని ఎంపీ నిధుల కేటాయించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వివిధ రకాల సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకోవడమే కాకుండా రాష్ట్రానికి సుపరిపాలమైన పాలనను అందిస్తున్నారని పేద విద్యార్థుల చదువులకు ఇబ్బంది పడకుండా అమ్మఒడి ఇస్తూ ఆదుకున్నారని అదేవిధంగా హాస్టల్లో చదువుతున్న పేద గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 202 అడుగుల విగ్రహాన్ని నిర్మించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని ఆయన అన్నారు. అలానే ఈ సభలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శ్రీనివాస్ నాని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎప్పటినుండో కిడ్నీ సమస్య ఉండేదని ఈ ప్రాంత కిడ్నీ సమస్యపై స్వామిదాసు నేను చంద్రబాబుకు ఈ ప్రాంత కిడ్నీ సమస్య గురించి చెప్పిన వినలేదని టాటా ట్రస్ట్ ద్వారా నిధులను సేకరించి ప్రతి కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందేలా చేశామని ఈ ప్రాంత కిడ్నీ సమస్యపై పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ నిధులనుండి ఏ కొండూరులోనే డయాలసిస్ సెంటర్ ను జలజీవన్ మిషన్ ద్వారా రూ 50 కోట్లతో కృష్ణా జలాల పనులను యుద్ధ ప్రాతిప్రతిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో చేపిస్తున్నామని అన్నారు అదేవిధంగా ఈ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో సమావేశ మందిరానికి నిధులు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా గిరిజన సాంప్రదాయ దుస్తులతో గిరిజన నృత్యం చేసి ఎంపీ కేసినేని శ్రీనివాస్ నానికి గిరిజన మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి ,చెన్నారావు వైసిపి రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి కోట పుల్లారావు వజ్రాల బ్రహ్మారెడ్డి మోర్ల సాంబశివరావు తుమ్మారు వెంకటేశ్వర రెడ్డి వివిధ హెూదాల్లో ఉన్న వైసిపి ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు పిఏసిఎస్ అధ్యక్షులు తో పాటు జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రోడ్డుపై బండ్లు ఉంచితే కఠిన చర్యలు: సిఐ

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణంలో జాతీయ రహదారికి ఇరువైపులా వీధి వ్యాపారస్తులు తోపుడుబండ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి సీఐ చంద్రశేఖర్ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై తోపుడు బండ్లు, వాహనాలు నిలిపి రాకపోకలకు అంతరాయం కలగజేస్తే కఠిన చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు. తోపుడు బళ్ళు, వాహనాలు రోడ్డుపై నిలబడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వ్యాపారస్తులు సహకరించి తమ వ్యాపారానికి ఉపయోగించే తోపుడుబళ్లను రహదారిపై కాకుండా వేరొక ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, డ్రైవింగ్ చేస్తూ పిల్లలు పట్టుపడితే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయ ని అన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా తోపుడుబండ్లు జాతీయ రహదారిపై ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

1 నుంచి సుమధుర హాస్య నాటికల పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సుమధుర కళానికేతన్ వారి 26వ తెలుగు హాస్య నాటికల పోటీలు, ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు మొగలరాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతాయని సంస్థ అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదే వేదికపై సుమధుర 50 వార్షికోత్సవ వేడుక కూడా జరుగుతుందని తెలిపారు. పోటీలలో మొదటిరోజు రెండు నాటికలు, రెండవ రోజు మూడు నాటికలు, మూడవరోజు మూడు నాటికలు, నాలుగో రోజు ఒక నాటిక ప్రదర్శితమవుతాయని, ఇవి గాక రెండు నాటికలు ప్రత్యేక ప్రదర్శనలుగా ప్రదర్శితమవుతాయని తెలిపారు. మొదటి రోజు ఫిబ్రవరి 1వ తేదీ రావి కొండలరావు, రాధాకుమారి స్మారక అవార్డును గుడివాడ లహరికి, శనగల కబీర్ దాసు స్మారక పురస్కారం దీర్ఘాసి విజయభాస్కర్ కు, నాల్గవ రోజు బహుమతి ప్రదానం అనంతరం జంధ్యాల స్మారక పురస్కారాన్ని బుర్ర సాయి మాధవ్ కు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. అలానే యువతను ప్రోత్సహిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు క్రమం తప్పక నిర్వహిస్తూ వస్తున్నామని, అదేవిధంగా పేద కళాకారుల పిల్లల విద్యాభివృద్ధికి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నామని, పేద కళాకారుల కుటుంబాలకు పలు విధాలుగా సేవలందిస్తూ వస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఎంసి దాస్, ప్రధాన కార్యదర్శి పి విజయ భాస్కరశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరి పిఎస్ఎన్ మూర్తి, కోశాధికారి డివి శివరాం, ఇవి సాగర్, బోడి ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల ప్రజలకు మేలు చేయాలన్నది జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని వేములపల్లి గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదలకు సైతం మేలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని, అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజలకు మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-వత్సవాయి : వత్సవాయిలోని గాంధీ పార్క్ సెంటర్లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు మహాత్మునికి ఘన నివాళులు అర్పించారు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజరావు మాట్లాడుతూ సత్యం శాంతి అహింస మార్గంలో ప్రజలు నడవడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు దోగుపర్తి రామారావు, చిరుసోముల రమేష్ వత్సవాయి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలా పూర్ణచంద్రరావు, గుర్రం హనుమంతరావు,రాదా హరినాథ్,పల్లపోతుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రేరియన్స్ పురోగతి ఇ- రీసొసెస్ జాతీయ వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): అకడమిక్ లైబ్రరీల స్థిరమైన అభివృద్ధిలో ఇ-వనరుల నిర్వహణలో డిజిటల్ లైబ్రరీలను నిర్మించడంలో లైబ్రేరియన్ల కృషి ప్రధానమని ఆంధ్రా యూనివర్సిటీలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొ.కె.సోమశేఖరరావు అన్నారు. ఆంధ్రా లయోలా కాలేజీకి చెందిన లైబ్రీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం జనవరి 30- 31తేదీలలో "సుస్థిరమైన అకడమిక్ లైబ్రరీ డెవలప్‌మెంట్ కోసం ఇ-రిసోర్సెస్ నిర్వహణ"పై 2 రోజుల జాతీయ వర్క్‌షాప్‌కు మంగళవారం ప్రారంభ సెషన్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొ.కె.సోమశేఖరరావు పాల్గొని మాట్లాడుతూ వర్క్‌షాప్ ప్రాథమిక ఉద్దేశ్యం ఇ-వనరుల సామర్థ్యాన్ని నావిగేట్ చేయడానికి, ఉపయోగించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలు జ్ఞానంతో లైబ్రరీ నిపుణులను సన్నద్ధం చేయడానికి ఉపయోగపడతాయన్నారు. రిసోర్స్ పర్సన్‌లలో ఒకరైన డాక్టర్ కె. ఉమా మహేష్ యాదవ్, లైబ్రేరియన్, ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాల, విజయనగరం కెరియర్ డెవలప్‌మెంట్: లెర్నింగ్ రిసోర్సెస్ ఆవశ్యకత అనే అంశంపై ప్రసంగించారు. జాతీయ కార్యశాల రెవ. పి బాల షోరీ, ఎస్ జె రెక్టార్, రెవ ఫా డా ఎం సగాయరాజు ఎస్ జె, కరస్పాండెంట్ ఎ ఎల్ సి, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ ఎస్ జె, రెండు రోజుల వర్క్‌షాప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి ఎ ప్రసాద్ రావు, కో-ఆర్డినేటర్ టి రోజామణి వీరితో మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి గుణదల లూర్దుమాత నవదిన ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : దక్షిణ భారతదేశంలో రెండో అతిపెద్ద కథోలిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోన్న గుణదల లూర్దుమాత పుణ్యక్షేత్ర నూరు వసంతాల మహోత్సవాలు ఫిబ్రవరి 9, 10, 11 మూడు రోజులపాటు జరగనున్న నేపథ్యంలో వేడుకలో భాగంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు 9 రోజులపాటు జరిగే నవదిన ప్రార్థనలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ మోస్ట్ రెవ. తెలగతోటి జోసఫ్ రాజారవు, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవ. ఫాదర్ మెశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. యేలేటి విలియం జయరాజు స్వామి, డయాసిస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవ. ఫాదర్ కొలకాని మరియన్న సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవ. ఫాదర్ సునీల్ రాజు తదితర గురువులు శతాబ్ది (100) ఉత్సవాల లూర్దుమాత పతాకాన్ని ఘనంగా ఆవిష్కరిస్తారు. దీంతో నవదిన ప్రార్థనలు కొండపై భక్తిశ్రద్ధలతో ప్రారంభం అవుతాయి. పుణ్యక్షేత్రం కొండపై రెండో మలుపు వద్ద శతాబ్ది వేడుకల గుర్తుగా నూతనంగా నిర్మించిన స్మృతివనంను బిషప్ రాజారావు ప్రారంభిస్తారు. అలాగే పుణ్యక్షేత్రం అభివృద్ధికి గతంలో పాటుబడిన పూర్వపు పీఠాధిపతులు డోమ్నిక్ గ్రాసి, ఆంబ్రోస్ డి బతిస్థా, ఫాదర్ అర్లాట్, ఫాదర్ బియాంకి, బ్రదర్ బెర్తోలి, బ్రదర్ క్రిప్పా, బ్రదర్ జియాని 100 సంవత్సరాల వేడుకలకు గుర్తుగా ప్రతిష్ఠించిన నూతన విగ్రహాలను బిషప్ రాజారావు అట్టహాసంగా అవిష్కరిస్తారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో ఫైనల్స్ కి చేరిన ఆర్చరీ కాంపౌండ్ మిక్సీడ్ టీం...

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈనెల 19 వ తేది నుండి 31 వ తేది వరకు తమిళనాడు, చెన్నై లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జరుగుతున్నాయి. ఈ గేమ్స్ లోని ఆర్చరీ, కాంపౌండ్ మిక్సీడ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు పి. త్రినాథ్ చౌదరి, కె. శరణ్య లు ఫైనల్ కి చేరుకున్నారు. ఇందులో రాణిస్తే గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంటుంది. ఈ గేమ్స్ లో నవీన్ కుమార్ పాల్గొన్నారు.

రియల్‌మీ 12 ప్రో సిరీస్ 5జీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ తన ప్రీమియం నెంబర్ సిరీస్‌లో సరికొత్త రియల్‌మీ 12 ప్రో సిరీస్ 5జీని ఆవిష్కరించింది. రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ, రియల్‌మీ 12 ప్రో 5జీ. ఇవి రెండు నెక్స్ట్ జెన్ ఇమేజింగ్ స్మార్ట్‌ఫోన్‌లుగా ఉన్నాయి. ఇది రియల్‌మీ 'మేక్ ఇట్ రియల్' బ్రాండ్ స్ఫూర్తితో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ తదుపరి తరం ఇమేజింగ్ సాంకేతికతను పరిచయం చేస్తుంది. పూర్తి-ఫోకల్-లెంగ్త్, లాస్‌లెస్ జూమ్ సామర్థ్యాలను ఎనేబుల్ చేయడానికి అత్యాధునికమైన పెరిస్కోప్ టెలిఫోటో సాంకేతికతను, క్వాల్‌కామ్ సహకారంతో అభివృద్ధి చేయబడిన యాజమాన్య మాస్టర్‌షాట్ అల్గారిథమ్‌ను కలిగి ఉంది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ అనేది రియల్‌మీ నుంచి వచ్చిన తాజా ప్రీమియం స్మార్ట్‌ఫోన్. ఇది యువ వినియోగదారుల కోసం ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీని ఎలివేట్ చేస్తుంది. ధర రూ.25,999 నుంచి ప్రారంభం.

ఫిబ్రవరి 22 నుంచి బెంగుళూరులో ఇండియావుడ్ ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ: బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై 'ఇండియావుడ్ 2024' ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరగనుంది. ఇది ఇండియావుడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950 పైగా కంపెనీలు, 50 పైగా దేశాల నుంచి 75 వేలకు పైగా వాణిజ్య సందర్శకులు విచ్చేయనున్నారు. ఇది 75 వేల స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్‌వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది. ఇండియావుడ్ 2024 అనేది ఈవెంట్ చరిత్రలో అతిపెద్దది. ప్రపంచంలో ఉన్న పరిశ్రమ నాయకులు, సాంకేతికత సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చుతుంది. సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చలు జరుగుతాయి. అత్యాధునిక మెషినరీ, టెక్నాలజీ, మెటీరియల్స్, సామాగ్రి, ఫిట్టింగ్‌లు, హార్డ్‌వేర్, కాంపోనెంట్‌లు, పరిశ్రమ సేవలు ఉంటాయి.

ఎస్ఎస్ఆర్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ(అటానమస్)లో మంగళవారం 4వ గ్రాడ్యుయేషన్ డే కర్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల విద్య కమీషనర్ పోల భాస్కర్ ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఉన్నతంగా రాణించాలని ఉద్బోధించారు. విద్యార్థులంరూ డిగ్రీ డ్రెస్‌లో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సాహపూరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా కళాశాల వ్యవస్థాపకులు రాజారంగయ్యప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానయ్య, సభ్యులు సీనియర్ జర్నలిస్టు మహబూబ్ ఆజం కమీషనర్ పోల భాస్కర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కళాశాలకు చెందిన 6.67 ఎకరాల స్థలం వివాదాల్లో ఉందని దీనిపై విచారణ జరిపి ఎస్ఆర్ఎస్ కళాశాలకు చెందిలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మితోపాటు కళాశాల అధ్యాపకులు , సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 2425 కోట్ల పెట్టుబడితో రెండు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదులో అపర్ణ న్యూలాండ్స్, అపర్ణ సరోవర్ టవర్స్ పేర్లతో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌లను రూ.2425 కోట్లు పెట్టుబడితో ప్రారంభించినట్లు ప్రకటించింది. నగరంలో అత్యంత డిమాండ్ ఉన్న తెల్లాపూర్, నల్లగండ్ల ప్రాంతాలలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌లు మొత్తం మీద 2500 కంటే ఎక్కువ అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి. ఇవి దాదాపు 1475 చదరపు అడుగుల నుండి 3700 చదరపు అడుగుల వరకు వ్యక్తిగత యూనిట్ పరిమాణాలను అందిస్తాయి. ఈ ప్రాజెక్ట్ ఆవిష్కరణలు దక్షిణ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉండాలనే కంపెనీ యొక్క నిరంతర ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తాయి.

100 మిలియన్ల శాంసంగ్ గెలాక్సీ పరికరాల్లో గెలాక్సీ ఏఐ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో గెలాక్సీ ఎస్ 23 సిరీస్ అమ్మకాలు గెలాక్సీ ఎస్ 22 సిరీస్‌తో పోలిస్తే 1.4 రెట్లు అధికంగా ఉన్నాయి. ఎస్ 23 యొక్క శక్తివంతమైన పనితీరు, ఎపిక్ కెమెరా సామర్థ్యాల కారణంగా ఇది సాధ్యమైంది. ఒక బిలియన్ కంటే ఎక్కువ గెలాక్సీ కస్టమర్లతో మొబైల్ పరిశ్రమలో శాంసంగ్ అగ్రగామిగా ఉంది. దశాబ్దాలుగా వినియోగదారుల నుంచి సేకరించిన అభిప్రాయాలు, మొబైల్‌ల కోసం ఏఐని ఆప్టిమైజ్ చేయడానికి సంవత్సరాల తరబడి ఆవిష్కరణలు, పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలతో, గెలాక్సీ ఏఐతో ముందుకు వచ్చింది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో సహా, ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 మిలియన్ గెలాక్సీ మొబైల్ పరికరాల్లోకి ఏఐని తీసుకొస్తున్నారు.

జగన్‌కు అండగా క్రైస్తవులు ఉండాలి !

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమ పథకాలు,సుపరిపాలనతో ప్రజల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న సీఎం జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో కూల్చడానికి దుష్టశక్తులన్నీ ఏకమై ఉన్నాయి అటువంటి వారిపట్ల క్రైస్తవులు అప్రమత్తంగా ఉంటూ తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావటానికి కృషి చేయాలని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జాన్ బెన్నీ లింగం కోరారు. మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ కోర్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్రైస్తవులపై విషం కక్కుతూ గతంలో క్రైస్తవులకు వ్యతిరేకంగా అనేక వ్యాఖ్యలు చేశారన్నారు. కృష్ణా నదిలో బాప్తీసాలు ఇవ్వడానికి వీలులేదని కొందరు మతోన్మాదులకు పవన్ కళ్యాణ్ మద్దతు పలికి క్రైస్తవులకు వ్యతిరేకంగా మాట్లాడరన్నారు.చంద్రబాబు అయితే ఏకంగా క్రైస్తవులు డే బై డే కన్వర్షన్ చేస్తున్నారంటూ క్రైస్తవ మనోభావాలు దెబ్బతీసే విధముగా ప్రవర్తిస్తూ వచ్చారన్నారు. ఇటువంటి నీచ బుద్ధి కలిగిన వారు ఓట్ల కోసం క్రైస్తవ నాయకుల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి క్రైస్తవులు వారికి బుద్ధి చెప్పే అవకాశం ఇదే తరుణం అన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన షర్మిల శాస్త్రి తన భర్త బ్రదర్ అనిల్ కుమార్ రాష్ట్రంలోని క్రైస్తవులను మోసం చేశారన్నారు. నేనున్నానని చెప్పి మాయమాటలు నమ్మపలికి 50 వేల పాస్టర్ల దగ్గర మందిర నిర్మాణాల కోసం సంబంధించిన వివరాలు సేకరించి వారికి మొండి చేయి చూపించాడన్నారు. ఇటువంటి మోసగాడు బ్రదర్ అనిల్ కుమార్,షర్మిల కలిసి క్రైస్తవ ఓట్లను కొల్లగొట్టడానికి డబ్బులు ఎరగవేసి క్రైస్తవుల ముందుకు రాబోతున్నారు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.జగనన్న ప్రభుత్వం కోసం ప్రతి క్రైస్తవుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైయస్ వేముల రెడ్డి,పలువురు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

కాపులకు రిజర్వేషన్‌లపై రాజకీయ పార్టీలు తమ వైఖరి స్పష్టం చేయాలి



విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పక్షాలు రానున్న ఎన్నికల్లో కాపు ఓట్లు కావాలి అంటే కాపులకు రిజర్వేషన్‌లపై అనుకూలం అయినా లేకపోయిన స్పష్టమైన వైఖరి వెల్లడించాలని కాపు నాడు- కాపు ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో కాపు నాడు- కాపు ఐక్య వేదిక అధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించి కాపులకు రిజర్వేషన్‌లపై వైఖరి తెలపాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ విడుదల చేశారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో కాపు జెఎసి రాష్ట్ర చైర్మన్ అమ్మా శ్రీనివాస నాయుడు,కాపు ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ రావి శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి కాపులకు సామాజిక అన్యాయం జరుగుతూనే ఉంది ఇంత వరకు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టిడిపి,వైసిపి పార్టీలు కాపులను పూర్తిగా నిమ్మించి మోసం చేశాయి అయితే ఈసారి జరగనున్న ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలి లేకుంటే ప్రత్యామ్నాయ పార్టీగా ఏర్పడతాం అన్నారు.కాపులలో ఉన్న అమాయకత్వాన్ని భావోద్వేగాలను అవేశాన్ని ఎన్నికల ముందు చక్కగా వాడుకొవటం ఎన్నికలు అయిపోయిన తరువాత కరేపాకు మాదిరిగా వదిలేయటం ఆయా రాజకీయపార్టీలకు పరిపాటిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తాడివాక రమేష్ నాయుడు,బేతు రామోహనరావు, సిరిసాల మంగతాయారు, కునపురెడ్డి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ఆసరా : జెడ్పీ చైర్మన్ హారిక

విశాలాంధ్ర-పెడన: మహిళల అభ్యున్నతి కోసం వైయస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుందని కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారికరాము అన్నారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత నగదు కార్యక్రమం పెడన నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాము సమక్షంలో మంగళవారం మార్కెట్ యార్డ్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ పొదుపు సంఘాల్లోని సభ్యులను రుణ విముక్తులను చేసేందుకే వైయస్సార్ ఆసరా ద్వారా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు సాయం అందించారన్నారు. మహిళ సాధికారతకు పెద్దపీట వేసిన ప్రభుత్వం అందించిన చేయూత, ఆసరా వల్ల మహిళలు సొంత కాళ్ల పై నిలబడేటట్లు చేసి ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలిచే విధంగా చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. అనంతరం మహిళలకు చెక్కు నమూనానిఅందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తన్నీరు నాగేశ్వరరావు, పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గరికిపాటి చారుమతి నాయుడు, ఎంపీపీ రాజులపాటి వాణి, పెడన మండల ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, వైయస్సార్ పార్టీ కృష్ణాజిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఖాన్,వైస్ చైర్మన్లు మహమ్మద్ ఖాజా, బైలపాటి. జ్యోతి, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్ పలు వార్డుల కౌన్సిలర్లు సంబంధిత అధికారులు డ్వాక్రా మహిళలు మరియు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదు

విశాలాంధ్ర,విజయవాడ(గాంధీనగర్) : పత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదు రాబోయే ఎన్నికల్లో హెూదా ,విభజన హామీలు ఒక అజెండాగా రాష్ట్రంలో ఉన్న చిన్న రాజకీయ పార్టీలతో ఒక కూటమిగా ఏర్పడి ప్రధాన రాజకీయ పక్షాలకు ప్రయత్నామయంగా పోటీ చేస్తామని ప్రజలు తమను అదరిస్తే ఇచ్చి హామీలు సాధిస్తామని ఆల్ ఇండియా జై హిందు పార్టీ అధ్యక్షులు,యునైటెడ్ ఫ్రంట్ జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు నాగిరెడ్డి దశరథ రామిరెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో చేసిన హామీల కోసం ఉద్యమాలు చేయడం అంటే చట్ట సభలను అగౌరపరిచినట్లే అవుతుందన్నారు.10 సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధిలో కాదు అప్పుల్లో నెంబర్ వన్ అయిందన్నారు.భాజపా అన్ని విధాలుగా రాష్ట్రానికి చెందిన అంశాల్లో మోసం చేశారన్నారు.హెూదా, పోలవరం ,రాజధాని నిర్మాణం వంటి అనేక అంశాలపై నమ్మకం ద్రోహం చేశారు.కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అధికార ,ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయని అన్నారు.వైకాపా రాజకీయ ప్రయోజనాలకోసం కేంద్రం వద్ద మోకరిల్లిందని,కేంద్రాన్ని డిమాండ్ చేసే సందర్భాలు అనేకసార్లు వచ్చాయి, కానీ వైకాపా ఆ అవకాశాన్ని వినియోగించుకోలేదు.రాబోయే ఎన్నికల్లో హెూదా ,విభజన హామీలు ఒక అజెండా కావాలి రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్రంతో కుమ్మక్కవ్వడానికి రాష్ట్ర పార్టీలు పోటీలు పడుతున్నాయని అన్నారు.అన్ని పార్టీలు మ్యానిఫెస్టోలో ప్రత్యేక హెూదా అంశాన్ని పెట్టారు కాని సాధించటంలో మాత్రం విఫలం అయ్యారన్నారు. తెదేపా,వైకాపా కలిసి హెూదా విభజన హామీల కోసం పోరాడి ఉంటే ఎప్పుడో హెూదా వచ్చేది.రాష్ట్రాన్ని మోసగించడంలో అందరూ సిద్ధహస్తులయ్యారన్నారు. ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయం కాదు,కలిసి పోరాడితే సాధించ వచ్చు అన్నారు.తమ వద్ద ధన,ఆర్థిక బలం లేకపోయినా దోపిడీ దౌర్జన్యాలు చేయడం చేతకాకపోయినా నీతి నిజాయితీగా పోరాడే గుండెల్లో ధైర్యం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు డబ్బును నీరులా పారిస్తూ జనాల్ని ఆకర్షిస్తూ తమ ప్రసంగాలను కొనసాగిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మేధావులు విద్యావేత్తలు యువత అందరూ కలిసి ఈ రెండు ప్రధాన పార్టీలను ఓడించే విధంగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమరావతి బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పోతుల బాలకోటయ్య,నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, రెల్లి సంక్షేమ సంఘం నాయకులు సిరంశెట్టి నాగేంద్ర, ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేష్,ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు

3న చలో ఢిల్లీ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3న నిర్వహించబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ పిలుపునిచ్చారు. క్రీస్తు రాజపురం లోని రామనర్సయ్య భవన్ లో జరిగిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో ప్రశ్నించే గొంతులను నొక్కుతూ విద్యను మొత్తం కాషాయికరిస్తూ శాస్త్రీయత లేకుండా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చారన్నారు. చరిత్ర, సైన్సు తదితర పాఠ్యాంశాలను తొలగిస్తూ మనువాద బ్రాహ్మణీయ పాఠ్యాంశాలను చేర్చుతున్నారని, ఇది ప్రమాదమని, నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3వ తేదీన అఖిల భారత విద్య హక్కుల వేదిక, ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారారని అన్నారు. నాడు నేడు కింద పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అభివృద్ధి మాత్రం జరగలేదని అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల 47 వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఐ. రాజేష్, నాయకులు ఆది, మహర్షి, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర- కంచికచర్ల: నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి అరుణ సారిక ని మర్యాదపూర్వకంగా మచిలీపట్నంలోని తన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛము లతో సన్మానించినారు. నందిగామలో నూతనంగా నిర్మించబడిన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణము మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులు నిర్మాణము పూర్తయినదని ఇనాగరేషన్ చేసుకొనవచ్చని సూపరింటెండెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి విజయవాడ వారు కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి కి లెటర్ ఇచ్చి ఉన్నారు. దానికి సంబంధించి నందిగామ బార్ అసోసియేషన్ వారు కలిసి ఓపెనింగ్ డేటును ఫిక్సప్ చేయవలసిందిగా కోరి ఉన్నారు సదరు న్యాయమూర్తులు వారు హైకోర్టు వరకు ఫ్యాక్స్ ద్వారా లెటర్ ను పంపించినాము త్వరలో కోర్టులను ఓపెన్ చేయుటకు డేట్ ఫిక్స్ అప్ చేస్తారని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బెళ్లపాటి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్ ,స్పోర్ట్స్ కల్చరల్ కార్యదర్శి ఆజాద్, సీనియర్ న్యాయవాదులు కాట్ర సత్యనారాయణ, కొమ్మినేని మౌళేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ గాంధీ అధ్యక్ష తన సర్వసభా సమావేశం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల పరిషత్ నందు సర్వ సభా సమావేశం మంగళవారం ఎంపిపి మార్కపూడి గాంధీ. అధ్యక్షతన సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ 2023-24 సవర్ణ బడ్జెట్ గురించి చర్చించడం జరిగింది. అలాగే వివిధ శాఖలలో గత మూడు నెలల్లో జరిగినఅభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి హర్ష, జడ్పీటీసీ వూట్ల. నాగమణి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలు దించడానికి సంసిద్ధం : సౌమ్య

విశాలాంధ్ర- కంచికచర్ల: మంగళవారం నాడు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమములో భాగంగా కంచికచర్ల టౌన్ ఇందిరా కాలనీ నందు స్థానిక తెదేపా నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాబు షూరిటీ బాండ్లను ప్రజలకు అందజేసిన మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులలోకి నెట్టేశాడు.ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడు.జగన్ అండ్ కో టీం మళ్ళీ ప్రజలను మాయ మాటల తో మోసం చేసేందుకు వస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై దొంగ కేసులు పెట్టడం,హింసించడం తప్ప ఈ రాష్టానికి చేసిన అభివృద్ధి ఏమి లేదు. రాష్ట్ర ప్రజానీకం ఈ నాలుగు ఏళ్ళ 9 మసాల కాలంలో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి పాలనతో రాష్ట్రాన్ని విడిచిపెట్టే పరిస్థితికి వచ్చారు.నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజానీకానికి వారి జీవితాలపై ఒక భరోసా ఏర్పడింది.ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఈ సూపర్ సిక్స్ పథకాల ను వివరిస్తూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండాలని జనసేన తెలుగుదేశం పార్టీ సంకీర్ణా ప్రభుత్వం ఏర్పాటుతోనే ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రజానీకం పూర్తి విశ్వాసంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, గుత్తా రత్నం, అన్నదాత కృష్ణ, వేమ వెంకట్రావు నంబూరు దుర్గారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు : సౌమ్య

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ పట్టణం కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పుపై మంగళవారం నాడు ఒక ప్రకటనలో మాట్లాడుతూ అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది.ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోంది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం.జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారు. దేశంలో మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది.ఏపీలో ప్రతిరోజూ కనీసం 70 కేసులు నమోదవు తున్నాయి.చంద్రబాబు నాయుడు ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు.సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గు పడాలని అన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ 76వ వర్ధంతి ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మునిసిపల్ పార్కు లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జాతీయ కాంగ్రెస్స్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దాచేపల్లి వీరభద్రరావు, బ్లాక్ వన్ ప్రెసిడెంట్ సన్నే రామారావు, సిమసర్తి శ్రీనివాసరావు, మొగిలి వెంకటేశ్వరావు, కటమురి పందు ,%ాణ% ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నడకతో ఆరోగ్యం : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నడక అనేది ఆరోగ్యానికి మంచిదని, నడకతోనే మానవ ప్రయాణం మొదలైందని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. కేబీఎన్ కళాశాలలో జిల్లా వాకర్స్ క్లబ్ కేబినెట్ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెలంపల్లి శ్రీనివాస్ మట్లాడుతూ ప్రస్తుత సమాజం మారుతున్న తరుణంలో కొత్త టెక్నాలజీ మానవుడు నూతన విధానాలను అవలంభిస్తున్నారని తెలిపారు. కొంచెం దూరం వెళ్లడానికి కూడా మోటారు వాహనాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. నడక శరీరానికి మంచి వ్యాయమం ఇస్తుందన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా నడస్తుంటే శరీరంలోని కండరాలు బలిష్టంగా తయారవుతాయన్నారు. బీఆర్‌టీయస్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరోముఖ్యఅతిథిగా ఇంటర్‌నేషన్ వాకర్స్ ప్రెసిడెంట్ మురళి మోహన్, క్లబ్ గవర్నర్ చిన్నం రామకృష్ణ, తొండే హనమంతురావు, రావి కృష్ణారావు, డీవీఎస్ రామలింగరాజు, డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, ఫణీ, షఫీ, రాజారావు, విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నవ భారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు, డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్ అన్నారు. మంగళవారం సత్యనారాయణపురంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, సభ్యులు పోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ ప్లేయర్ సోనికాకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సిండికేట్ బ్యాంక్ కాలనీ వద్ద రాకేష్ పబ్లిక్ స్కూలులో 5వ తరగతి చదువుతున్న డి. సోనికా కు అభినందన వేడుక ఓజిసిఎ అండ్ బ్రెయిన్ జిమ్ ఆల్ ఇండియా ఓపెన్ అండ్ చిల్డ్రెన్స్ చెస్ టోర్నమెంట్ హైద్రాబాద్ లో జరిగిన 12 విభాగంలో మొదటి బహుమతి, శ్రీ చెస్ అకాడమీ సెకండ్ విభాగంలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న నేపథ్యంలో స్కూల్ డైరెక్టర్ ఎస్ వి రావు ఆమెను అభినందిస్తూ రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని ఇప్పటికే అనేక అవార్డులు తెచ్చిన సోనికా ఇంకా ఏషియన్స్ గేమ్స్ లో ఆడే స్థాయికి చేరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, ఆమెకు ఆ శక్తి యుక్తలను ఇవ్వాలిని ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు సురేఖ, కరుణ, షకీలా, ఈది మల్లేశ్వరి, సాధికా, ఆర్ మల్లిశ్వరి, ఝానిని తదితరులు అభినందించారు.

అవార్డు గ్రహీతల కు సన్మానం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలంలోని వివిధ శాఖలలో లలో పనిచేస్తూ ఉత్తమ అధికారులుగా గణతంత్రం వేడుకలలో కలెక్టర్ పి. రాజా బాబు చేతులమీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందుకున్న చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగప్రసాద్,వెటర్నరీ ఏ డి డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ ,పంచాయితీ కార్యదర్శి పేర్ని మాధవేంద్ర రావు ,రైటర్ వక్కలగడ్డ పవనకుమార్, లక్ష్మీపురం పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ ముక్కొల్లు సంధ్య, ఎం డి ఓ ఆఫీస్ సబార్డినేట్ రామలక్ష్మి లకు మాహాత్మా జ్యోతిరావు పూలే అభిమానసంఘ సభ్యులు అడ్డాడ ప్రసాద్,కైతేపల్లి దాస్,ఉప్పల సాంబశివరావు ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులకు ఉత్తమ అధికారులుగా అవార్డులు రావడం సంతోషదాయకమ్మరు. మరిన్ని అవార్డులు ప్రజలకు మరింత సేవసేచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాక్షించారు. అంబెడ్కర్ అభిమాని దాసి సీతారామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి ఎస్ పి హరిరాజేంద్రప్రసాద్,చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి,ఉపసర్పంచ్ ముమ్మనేని నాని,వక్కలగడ్డ పి ఏ సి ఎస్ అధ్యక్షుడు హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ, డి ఆర్ ఓ సీసీ తూము వెంకటేశ్వరరావు, అల్లూరి బాబూరావు,చెక్ పోస్ట్ వెంకటేశ్వరరావు, లంకా బోస్,వరిగంజి అర్జునరావు, మెరుగు రమేష్,ఇసాక్,వాసు,ఆదిశేషు,ఆనంద్, సచివాలయ,పంచాయితీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడలో శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలోని ఉపద్రష్ట సత్రంలో శ్రీ త్యాగబ్రహ్మ వైభవ ప్రకాశ సభ, ఉపద్రష్ట ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం శ్రీత్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత సంగీత విద్వాంసులు పోపూరి శ్యామసుందర్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ ఉత్సవ సంప్రదాయ, దివ్యనామ సంకీర్తనలను గానం చేస్తు సంప్రదాయబద్ధంగా ఉంఛవృత్తి, పూజా కార్యక్రమం చేశారు. విజయవాడకు చెందిన పసుమర్తి కామేశ్వరశర్మ శ్రీ త్యాగరాజస్వామి రచనలపై ప్రసంగం చేశారు. అనతరం సంగీత విద్వాంసులు, సంగీత కళాకారుల ఆధ్వర్యంలో పంచరత్న కృతుల గోష్ఠిగానం ఆద్యంతం వీనుల విందుగా జరిగింది. ఈ గోష్ఠిగానంలో పోపూరి శ్యామసుందర్, గజ్జల సతీష్‌బాబు, రఘునాథ్, శ్రీదేవీ, ప్రవల్లిక, వైష్ణవి, శివరంజని, ప్రణతి, సముద్యత, నాగనంది, మిహిక, సుభద్ర, శ్యామల, విజయలక్ష్మి, మల్లేశ్వరమ్మ, బాలాకుమారి, వర్దని, హేమలత తదితర సంగీత కళాకారులు పాల్గొని అద్భుతంగా గానంచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఉపద్రష్ట రామస్వామిశాస్త్రి, నాగేశ్వరరావు, చావలి శ్రీనివాస్, కందుల అనిల్‌కుమార్, సూర్య, తుమ్మిడి భద్రయ్యలు పాల్గొన్నారు.

పెదపూడి లో మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు మండల ఆర్యవైశ్య సంఘం, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువత ఏ విధమైన ఆవేశాలకు లోను కాకుండా భవిష్యత్తును అంధకారం చేసుకోకుండా అహింసా మార్గంలో శాంతియుతంగా నడిచి మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా వనిత క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు వలివేటి లక్ష్మి పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘంఅధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి వెంకటరత్నం, తాళ్లూరి మోహన్ కుమార్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పిట్టు శ్రీనివాసరావు, వైశ్య సంఘ ప్రతినిధులు చుండూరు కెనడి, కోపూరి శ్రీనివాసరావు, ఏచూరి ఉమాశంకర్, కారుమూరి లక్షాధికారి, తదితరులతోపాటు వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఝాన్సీ వాణి, అలపాటి ప్రమీల రాణి తదితరులు కూచిపూడి పెదపూడిలనుంచిఅధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.